

రాఘవులు గెలుపునకు కృషి చేయాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - అమలాపురం

ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల పిడిఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థిగా దిడ్ల వీర రాఘవులను అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపు ఇచ్చారు. అమలాపురం స్థానిక యుటిఎఫ్ హోమ్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో పట్టభద్రుల సమస్యలు పరిష్కారం కోసం చట్టసభల్లో పట్టభద్రుల వాణి వినిపించేలా పిడిఎఫ్ ఎంఎల్‌సిలు గతంలో కూడా పోరాటం చేశారని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బి.బలరాం, ఆంధ్ర మాల్యాద్రి, కారెం వెంకటేశ్వరరావు, కె.కృష్ణవేణి, బలరాం, దుర్గాప్రసాద్,వరలక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఎపికి అన్యాయం

సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం జరిగిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం అన్నారు. ఇది పూర్తిగా ప్రజావ్యతిరేకమైన బడ్జెట్ అని దీన్ని ప్రజలందరూ తీవ్రంగా వ్యతిరేకించి నిరసన తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. సిపిఎం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అమలాపురం గడియార స్తంభం సెంటర్ వద్ద జరిగిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి. బలరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు అంద్రా మాల్యాద్రి ముఖ్యవక్తులుగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను అడియాసలు చేసిందన్నారు. ఎపికి మళ్లీ మొండి చేయి చూపించిందన్నారు. ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ వంటి విభజన హామీలను పక్కన పెట్టిందన్నారు. విభజన చట్టం ప్రకారం వచ్చిన ఏ జాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేదన్నారు. విశాఖ రైల్వే జోన్, ఎన్ఐటి, ఐఐటి, ఐఐఎం, ట్రిపుల్ ఐటి, ఐఐఎస్ఇఆర్, గిరిజన యూనివర్శిటీ, సెంట్రల్ యూనివర్శిటీ, దుగరాజపట్నం పోర్టు, కడప స్టీల్ ప్లాంట్, వైజాగ్ మెట్రో. ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు, రాజధాని నిర్మాణానికి నిధుల ఊసేలేదన్నారు. రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంక్ రుణాన్నే పదే పదే ప్రస్తావించారు తప్ప కొత్తగా కేటాయింపు లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తులను కూడా కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలని, రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై అన్ని పార్టీల ఎంపిలు కేంద్రాన్ని నిలదీయాలన్నారు. అయితే మరోవైపు వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు గతేడాది రూ.8,622 కోట్లు కేటాయిస్తే, ప్రస్తుత బడ్జెట్ లో రూ.3,295 కోట్లు కేటాయించిందన్నారు. అంటే గతేడాది కంటే బడ్జెట్ లో రూ.5,327 కోట్లను తగ్గించిందన్నారు. ఆర్భాటంగా ప్రకటించిన రూ.11,440 కోట్లు ప్యాకేజీ ప్రస్తావన లేదన్నారు. స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిలుపుదల గురించి మాట్లాడకపోవడం మోసం చేయడమేనన్నారు. విభజన హామీల్లో భాగంగా ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ ప్రస్తావనా లేదన్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్‌ను ఈ బడ్జెట్ గాలికొదిలేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది రూ.5,512.50 కోట్లు కేటాయిస్తే, ఈసారి రూ.5,936 కోట్లు కేటాయించిందన్నారు. అయితే పునరావాసం, పరిహారం ప్యాకేజీ గురించి స్పందించలేదన్నారు. రూ.55 వేల కోట్లు తాజా అంచనాలకు రూ.33 వేల కోట్లు తగ్గిందన్నారు. నిర్వాసితులకు కోత విధించడానికే ప్రభుత్వం సిద్ధపడడం దుర్మార్గమన్నారు. ఎపికి కేంద్ర ప్రభుత్వం చేసిన ద్రోహంపై ప్రజలు నిరసన వ్యక్తం చేయాలని కోరుతున్నామని అన్నారు. సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వర మాట్లాడుతూ కోనసీమ రైల్వే లైన్‌కు బడ్జెట్లో పూర్తిస్థాయి నిధులు కేటాయించుకోవడం అన్యాయమని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కె.కృష్ణవేణి, జి.దుర్గాప్రసాద్, టిఎన్.బలరాం, టి.నాగ వరలక్ష్మి, జిల్లా నాయకులు పీతల రామచంద్రరావు, కె.గోపాలం భాస్కరరావు, తాడి శ్రీరామ్మూర్తి, శంకర్ కె.సాయి తదితరులు పాల్గొన్నారు.



అమలాపురంలోని గడియారం సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా



లేబర్ కోడ్‌లపై గడియారం సెంటర్లో ధర్నా చేస్తున్న ప్రజాసంఘాలు, సిఐటియు నాయకులు

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

పోరాటానికి కార్మికులు సిద్ధపడాలి

సిఐటియూ పిలుపు

ప్రజాశక్తి - అమలాపురం

లేబర్ కోడ్ల అమలను నిలిపివేసి, రద్దుచేయాలని, ఏ రంగంలో పనిచేసే కార్మికునికైనా ధరలకను గుణంగా రూ.26 వేలు కనీస వేతనం చెల్లించాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గడియార స్తంభం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ అందోళనలో సిఐటియు జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి నూకల బలరామ్, కోశాధికారి కె.కృష్ణ వేణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల లాభాలను మరింత పెంచేందుకు, ఏ హక్కులు లేని కార్మికులను యాజమాన్యాలు దోచుకునేందుకే ఈ నాలుగు లేబర్ కోడ్లు కరోనా సమయంలో గుట్టుచప్పుడు కాకుండా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ఆనాడు పార్లమెంటులో వైసిపి, టిడిపి పార్లమెంటు సభ్యులు వీటికి మద్దతు తెలియజేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఇవి అమలులోకి వస్తే భారీ పరిశ్రమలు సైతం కార్మిక చట్టాల నుండి మినహాయించబడి వాటిలో పనిచేసే కార్మికులు తీవ్ర అన్యాయానికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాలు తమ బలప్రయోగంతో లేబర్ కోడ్లలో ఇష్టానుసారం మార్పులు చేసి కార్మికుల శ్రమను మరింత దోచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అవకాశాలు కల్పించిందన్నారు. 500 లోపు కార్మికులు ఉండే పరిశ్రమలలో సేఫ్టీ అధికారి ఉండాల్సిన అవసరం లేదని, అంబులెన్స్ కూడా తొలగించుకోవచ్చనే ప్రమాదకర నిర్ణయాలు ఈ లేబర్ కోడ్లలో ఉన్నాయని తెలిపారు. యాజమాన్యాలు కనీస వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ లాంటి ప్రాథమిక చట్టాలను అమలు చేయక పోయినా వాటిపై విధించే శిక్షలను ఈ లేబర్ కోడ్లలో తొలగించి దేశ కార్మిక వర్గాన్ని ఏ హక్కులు లేని బానిసలుగా మారుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా సంఘాలతో నిమిత్తం లేకుండా కార్మికులంతా ఐక్య పోరాటాలు నిర్వహించడానికి సిద్ధపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ టియు ఉపాధ్యక్షులు భాస్కర రావు,. వెంకటలక్ష్మి, 108.జిల్లా యూనియన్ అధ్యక్షులు జితేంద్ర, అంగన్ వాడీ జిల్లా కోశాధికారి అమూల్య, జిల్లా నాయకులు ఆది లక్ష్మి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాషిణి , స్కూల్ శానిటేషన్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుమ, ఈశ్వరి, రామచంద్రరావు, శ్రీరామ మూర్తి, రాణి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

కిశోర వికాసంపై అవగాహన

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం కిశోర వికాసంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కొత్తపేట సిడిపిఒ ఎ.గజలక్ష్మి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్ వైజర్ హిమశ్రీ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్.సూర్యనారాయణ రెడ్డి అధ్యక్షతన కిషోరీ వికాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లాడుతూ బాలికలకు సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, సంరక్షణకు కృషి చేయాలని పలు సూచనలు సూచించారు. 11 నుంచి 18 ఏళ్ల లోపు బాలబాలికలకు, సంపూర్ణ ఆహారం, ఆరోగ్యం, నైపుణ్య ఉపాధి, ఆత్మరక్షణ, బాల్య వివాహాలు అరికట్టడం, మానవ అక్రమ రవాణా నిర్మూలన తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్‌లు డి.గంగావతి, ఎంఎస్ కెఆర్.సత్యవతి, అంగన్‌వాడీ కార్యకర్తలు వై.రాణి తదితరులు పాల్గొన్నారు.



రావులపాలెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో బాలికలకు నిర్వహిస్తున్న అవగాహనా కార్యక్రమం

'పొలంబడి'లో రైతులకు సూచనలు

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని విలస గ్రామంలో పొలంబడి కార్యక్రమంలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు బుధవారం పలు సూచనలు చేశారు. ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విద్యాలయం, జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా (ఏరువాక) కేంద్రం, అమలాపురం, ప్రధాన శాస్త్రవేత్త, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నంద కిషోర్ విలస గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వరి పంట పోలాలను పరిశీలించారు వరిపొలం లో సాగు నీటి ద్వారా వ్యాపించే కలుపు మొక్కలు, నీటి తామర, సాల్వినియా, అంతర తామర మొదలగు కలుపులు, అలాగే జింకు లోపం, ప్రారంభ దశలో అగ్గితెగులు మరియు కాండం తోలేచే పురుగు గమనించి, రైతులకు పలు సూచనలు చేశారు. ఈ క్షేత్ర సందర్శనలలో సహాయ సంచాలకులు ఎమ్ఎ షంషి, మండల వ్యవసాయ అధికారి వై.శోభ, గ్రామ వి ఎఎలు, రైతులు పాల్గొన్నారు.



పామర్రు ఆరోగ్య కేంద్రంలో పాదరక్షలు పంపిణీ

కుష్టు వ్యాధిగ్రస్తులకు పాదరక్షలు అందజేత

ప్రజాశక్తి - కె.గంగవరం

పామర్రు పిహెచ్‌సిలోడాక్టర్ విష్ణువర్ధన్, డాక్టం పి.హర్షిత ఆధ్వర్యంలో కుష్టు వ్యాధిగ్రస్తులకు పాదరక్షలు పంపిణీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్పర్శ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ పారా మెడికల్ అధికారి మాధవరపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీ వరకు స్పర్శ ప్రోగ్రాంలో భాగంగా ఆశా కార్యకర్తలంతా ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలన్నారు. ఎలిసిడిసి సర్వేలో జిల్లాలో ఇంత వరకుఊ 11 కొత్త కేసులను గుర్తించి చికిత్స అందించామన్నారు. అదేవిధంగా గత ఏప్రిల్ నుంచి జనవరి నెల వరకు 77 కొత్త కేసులను గుర్తించి చికిత్స అందించడమైనది ఈ కార్యక్రమంలో 11 మంది కుష్టు వ్యాధిగ్రస్తులకు మైక్రో సెల్యులర్ రబ్బర్‌తో తయారు చేసిన పాదరక్షలు, అల్సర్ కిట్లు డాక్టర్ విష్ణువర్ధన్‌చే వ్యాధిగ్రస్తులకు అందించామన్నారు. చివరగా ఆశా కార్యకర్తల చేత దేశాన్ని కుష్టు రహిత దేశంగా చేయడానికి కృషి చేస్తానని ప్రమాణం చేయించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఒహెచ్‌ఒ ఎంఎస్ఎన్ రెడ్డి, నోడల్ పర్సన్ సుబ్బారావు, జిల్లా నోడల్ ఆఫీసర్ సిహెచ్.సూర్యారావు, ల్యాబ్ టెక్నీషియన్ త్రిమూర్తులు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

కండ్రిగపేట పాఠశాలను విలీనం చేయొద్దని వినతి

ప్రజాశక్తి - ఆలమూరు

కండ్రిగపేట ప్రాథమిక పాఠశాల విలీనం చేయవద్దని స్థానికులు ఎంఇఒ-2 పివి.సుబ్బరాజుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. దీనిపై యుటిఎఫ్ మండల అధ్యక్షుడు, ప్రధాన ఉపాధ్యాయుడు అద్దరి శ్రీనివాసరావును ప్రశ్నించగా పాఠశాలలో 35 మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. వీరందరూ స్థానిక యానాదులపేట వారు కొందరు కాగా, రెండు కిలోమీటర్ల పరిధిలోగల ఇటుక బట్టీలు నుంచి మరికొందరు పాఠశాలకు వస్తున్నారని అన్నారు. వీరందరికీ కండ్రికపేట రామాలయం వద్ద ఉన్న పాఠశాల అందుబాటులో ఉంటూ ఎంతో అనువుగా ఉంటుందన్నారు. అటువంటి పాఠశాలలోని విద్యార్థులను విలీనం పేరుతో మౌలిక వసతులు అనగా టాయిలెట్స్ గానీ, రూమ్స్ గాని, మధ్యాహ్న భోజనం అందించడానికి సరిపడా ఖాళీ స్థలం గాని, ఆట స్థలం గాని లేని పాఠశాలకు పంపిస్తున్నారని స్థానికులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. అందుకే స్థానికులు పాఠశాలను విలీనం చేయడం తగదని, పాఠశాల కమిటీ సభ్యులు, అక్కడ నివాస ప్రాంత పెద్దలు మండల విద్యాశాఖ అధికారి వారని కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. వెంటనే విలీనాన్ని నిలుపుదల చేయాలని స్థానికులు కోరారని ఎంఇఒ-2 సుబ్బరాజు అన్నారు.



ఎంఇఒ-2 సుబ్బరాజుకు వినతి పత్రం అందజేస్తున్న కండ్రిక పేట వాసులు

6న జిల్లా బాస్కెట్‌బాల్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - రామచంద్రపురం

జిల్లాస్థాయి బాస్కెట్ బాల్ జట్ల ఎంపిక గురువారం జరుగుతుందని జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి బొజ్జ మాణిక్యాలరావు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 8, 9, 10, 11 తేదీలలో పిఠాపురంలో నిర్వహి ంచే రాష్ట్ర యూత్ బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొనే బాల బాలికల ఛాంపియన్ షిప్‌లో పాల్గొనేందుకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జట్ల ఎంపిక గురువారం రామచంద్రపురంలో ఉదయం 9 గంటల నుంచి జరుగుతుందని వివరించారు. ఈ సెలక్షన్ లో పాల్గొను క్రీడాకారులు 1.1.2009 తర్వాత పుట్టిన వారై ఉండాల న్నారు. క్రీడాకారులు తప్పనిసరిగా ఒరిజినల్ ఆధార్, పుట్టిన తేదీ సర్టిఫికెట్ తీసుకుని రావలని విజ్ఞప్తి చేశారు.

హైస్కూల్‌కు ఫర్నిచర్ అందజేసిన ఎస్‌బిఐ

ప్రజాశక్తి - ఆలమూరు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రాజ మహేంద్రవరం రీజనల్ ఆఫీస్ వారు సామాజిక బాధ్య తలో భాగంగా సిఎస్ఆర్ నిధుల నుంచి మండలంలోని చెముడులంక ఎస్‌టిఎస్ ఎన్ఎమ్ జడ్‌పి ఉన్నత పాఠశాలకు రూ.5 లక్షల విలువైన ఫర్నీచర్‌ను బుధవారం అందజేశారు. హైస్కూల్ విద్యార్థులకు అవసరమైన 18 బెంచీలు, రెండు కంప్యూటర్లతో పాటు నాలుగు బీరువాలు, పది ఉపాధ్యాయుల టేబుల్స్, కుర్చీలు, మైకు సిస్టమ్ వంటివి ఉన్నాయి. వీటన్నిటిని రీజనల్ మేనేజర్ తాడపత్రి శ్రీనివాస్ సమక్షంలో ఫర్నీచర్ రూమును ప్రారంభించి పాఠశాల హెచ్‌ఎం భమిడిపాటి శివరామకృష్ణకు అందజే శారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, ఆలమూరు మండల టిడిపి వాణిజ్య విభాగ అధ్యక్షులు నాగిరెడ్డి వెంకటరత్నం, ఎంపిటిసి సభ్యుడు తమ్మన భాస్కరరావు, టిడిపి నాయకులు నాగిరెడ్డి సత్యా నందం, కొత్తపల్లి రాంబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఫర్నీచర్ రూమ్ ప్రారంభిస్తున్న మాజీ డిసి అధ్యక్షుడు వెంకటరత్నం

తోటకు తెలుగు తేజం పురస్కారం అందజేత

ప్రజాశక్తి - ఆలమూరు

రాజమహేంద్రవరం వేదికగా జరిగిన గోదావరి ఉత్సవ్ లో మండలంలోని మూలస్థానానికి చెందిన తోట వెంకటేశ్వరరావు తెలుగు తేజం జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు. సత్యమేవ జయతే అసోసియేషన్ స్థాపనతో పాటు ఆ సంస్థ ద్వారా సమాజంలోని వివిధ వర్గాల ప్రజలకు ఆయన చేసిన సేవలకు గాను ఈ పురస్కారాన్ని అందించినట్లు గోదావరి ఉత్సవ నిర్వాహకులు అద్దంకి రాజా తెలిపారు. రాజమహేంద్రవరం లో బుధవారం జరిగిన కార్యక్రమంలో గజల్ కళాకారుడు గజల్ శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు బొర్రా గోపి మూర్తి, అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక సిఇఒ కత్తిమండ ప్రతాప్, పాన్ ఇండియాన్ వ్యవస్థాపకుడు అద్దంకి రాజా చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని వెంకటేశ్వరరావు అందుకున్నారు. ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న వెంకటేశ్వరరావుని గ్రామ పెద్దలు పలువురు అభినందించారు.



పురస్కారం అందుకుంటున్న తోట వెంకటేశ్వరరావు

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ప్రజాశక్తి - మామిడికుదురు

హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యవంతంగా జీవించవచ్చని వైద్యాధికారిణి కె.స్వర్ణలత విద్యార్థులకు అవగాహన కల్పించారు నగరం పిహెచ్‌సి ఆధ్వర్యంలో బుధవారం మామిడికుదురు బాలుర హాస్టల్‌లో 65 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహార లోపం వల్ల సమస్యలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఒ కె.సత్యవతి, ఎంపిహెచ్‌ఎస్‌లు బిహెచ్ వివి.సత్యనారాయణ, కెవి.శ్రీనివాసులు, ఎంఎల్ హెచ్, ఎఎన్ఎం కె.దుర్గాదేవి, ఆశా వర్కర్లు బి.మాధురి, కె.లక్ష్మీ కుమారి సేవలందించారు



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి స్వర్ణలత

భీమేశ్వరుని కళ్యాణోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి


ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారమ శ్రీ భీమేశ్వర స్వామి కళ్యాణోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ ఇఒ అసిస్టెంట్ కమిషనర్ అల్లు వెంకట దుర్గ భవాని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు ఈనెల 8 నుండి ఉత్సవాలు ప్రారంభమవు తాయని అన్నారు. 8న రాత్రి పదకొండు ఐదు నిమిషాలకు స్వామివారి కళ్యాణం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. ఈ మేరకు కళ్యాణ మండపం సిద్ధం చేశామన్నారు. భీమేశ్వర స్వామి మాణిక్యాంబ అమ్మవారి కళ్యాణం తో పాటు ఆలయంలో ఉన్న నారాయణస్వామి శ్రీలక్ష్మి చంద్రిక సమేత సూర్య స్వామి వారి కళ్యాణాలు ఒకే వేదికపై నిర్వహిస్తామన్నారు దీంతోపాటుగా 9న స్వామివారి నగరోత్సవం, 10న సదస్యం, 11న స్వామివార్ల రథోత్సవం, 12న వసంతోత్సవం, 13న సప్త గోదావరిలో స్వామివారి తెప్పోత్సవం, 14న శ్రీ పుష్ప ఉత్సవం కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఆమె వివరించారు, కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ప్రిన్సిపల్ సెక్రటరీ, వార్డ్ రవి వినయ్ చంద్, కమిషనర్ రామచంద్ర మోహన్, కలెక్టర్ మహేష్ కుమార్, జెసి కలెక్టర్ నిషాంతి, జిల్లా ఎస్‌పి కృష్ణారావు తదితరులు హాజరవుతారని ఆమె వివరించారు యాత్రికులంతా ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కల్లేపల్లి ఫణి కుమార్, దేవులపల్లి ఫణి రామకృష్ణ, వేగాయమ్మ పేట జమీందారు వాడ్రేవు సుందర రత్నాకర్, అర్చకులు సూపరింటెండెంట్ సూరపు రెడ్డి వెంకన్నబాబు, వి.వీరభద్రరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ తదితరులు

కార్టూ'నిజం'




రూ.50 ఇస్తేనే డిజిటల్ డోర్ నెంబర్ ప్లేట్

ఆగ్రహం వక్తం చేస్తున్న ప్రజలు


ప్రజాశక్తి - రామచంద్రపురం

ప్రతీ ఇంటకీ డిజిటల్ డోర్ నెంబర్లు వేస్తామని రూ.50 వసూలు చేయడంపై సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలతో గ్రామాల్లోని ప్రతీ ఇంటికి డోర్ నెంబర్లు వేస్తామని దానికి రూ.40 చెల్లించాలని చాటింపు వేశారు. అయితే నెంబర్ వేసే టైంలో మరో రూ.10 అవసరంగా వసూలు చేసి ప్రతీ ఇంటి నుంచి రూ.50 వసూలు చేస్తున్నారు. జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వుల్లో బాలాజీ కన్‌స్ట్రక్షన్ ఈ పనిని అప్పగించారు. కనీసం రూ.10 విలువ చేయని రేకు ముక్కలు తగిలించి రూ.50 వసూలు చేయడంపై సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లో ఈ విధంగా వసూలు చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. పంచాయతీ ఇంటి నెంబర్‌తో పన్నులు వసూలు చేస్తుండగా దానికి రేకుముక్క వేసి మళ్లీ రూ.50 వసూలు చేయడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఈ విధానానికి స్వస్తి చెప్పి నెంబర్ ప్లేట్ కి కేవలం రూ.10 వసూలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామాల్లోని ప్రజలు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా పరిషత్ ఇచ్చిన ఉత్తర్వులు పేదలకు లేని వారికి ఉచితంగా నెంబర్ ప్లేట్లు వేయాలన్న నిబంధన ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకుండా అందరూ వద్ద రూ.50 వసూలు చేయడం పట్ల గ్రామీణ ప్రాంత వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లో అమలవుతున్న ఈ విధానం పట్ల పలువురు విమర్శిస్తున్నారు.



రూ 50 వసూలు చేసి ఇంటికి వేస్తున్న నెంబర్ ప్లేట్ ఇదే

రూ.50 వసూలు చేయడం అన్యాయం



ఇప్పటికే అధికంగా ఇంటి పనులు వసూలు చేస్తున్న గ్రామపంచాయతీలు డోర్ నెంబర్ల పేరుతో రేకుముక్కను వేసి రూ.50 వసూలు చేయటం వెంటనే విరమించాలని, ఎస్‌సిలు, ఎస్‌టిలకు మత్స్యకారులకు మినహాయింపు ఇవ్వాలి. గతంలో డోర్ నెంబర్లకు కేవలం రూ.10 వసూలు చేసే వారిని ఇప్పుడు రూ.50 చేయడం సమంజసం కాదు. దీనిపై జిల్లా అధికారులు దృష్టిసారించిరూ.50 వసూళ్లను నిలిపివేయాలని విజ్ఞప్తిచేస్తున్నా.

-దోమ ఆదినారాయణ, జిల్లా మత్స్యకార సంఘం నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చీకట్ల కిషోర్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను వైసిపి నాయకులు ఆవిష్కరించారు. బుధవారం ఉప్పలగుప్తం చీకట్లపాలెంలోని కిషోర్ స్వగృహం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను వైసిపి రాష్ట్ర కార్యదర్శి దంగేటి రాంబాబు, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, రాష్ట్ర వైసిపి నేత వంటెద్దు వెంకన్ననాయుడు, వైసిపి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, ఐటి విభాగం జిల్లా అధ్యక్షుడు తోరం గౌతమ్ రాజా తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు యర్రంశెట్టి రామచంద్రరావు, జొన్నాడ శ్రీదుర్గ, ఎంపిటిసి సభ్యురాలు వంగా గిరిజ కుమారి, వైసిపి యువజన విభాగం మండల అధ్యక్షుడు ఓగూరి విజయ్ కుమార్, చప్పిడి దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.



.క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

మండపేట పిఆర్ డిఇఇగా సూర్యనారాయణ

ప్రజాశక్తి -మండపేట

మండపేట పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా ఎవి.సూర్యనారాయణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన డిఇఇ రామ్ నారాయణ జనవరిలో ఉద్యోగ విరమణ చేయడంతో పోస్టు ఖాళీ అయింది. ఈ నేపథ్యంలో కొత్తపేట పంచాయతీరాజ్ డిఇఇ గా పనిచేస్తున్న సూర్యనారాయణను ఇక్కడ ఇన్‌ఛార్జిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పిఆర్ ఎఇఇ నాగేశ్వరరావు, సిబ్బంది ఆయనను మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు కలిశారు.

బాలికల ఆత్మరక్షణ కోసం శిక్షణ

ఆర్‌డిఒ కె.మాధవి

ప్రజాశక్తి - అమలాపురం

బాలికలకు ఆత్మరక్షణ పద్ధతులను బోధించేందుకై ప్రవేశపెట్టిన 'రాణి లక్ష్మీభాయి ఆత్మ రక్ష ప్రశిక్షణ" శిక్షణా కార్యక్రమానికి సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా శ్రీకారం చుట్టినట్లు ఆర్‌డిఒ కె.మాధవి పేర్కొన్నారు బుధవారం జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో రూపేష్ విద్యా సంఘం వారి నిర్వహణలో జిల్లా వ్యాప్తంగా 239 ఉన్నత పాఠశాలు, 69 ప్రాథమి క ఉన్నత పాఠశాలలో ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు మొట్ట మొదటిగా స్థానిక జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాల నందు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా విద్యా శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బాలికల ఆత్మరక్షణ పద్ధతులు నేర్ప డానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు పాఠశాలల్లోని బాలికలకు ప్రధానోపాధ్యాయులు, శారీరక విద్య ఉపా ధ్యాయులు శారీరక డైరెక్టర్ల పర్యవే క్షణలో ఆత్మరక్షణ పద్ధతులను నేర్పిస్తారన్నారు. పాఠశాల లకు మహిళ శిక్షకులను నియమిస్తారన్నారు. ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమాన్ని బాలికల భద్రత ను పరిగణనలోకి తీసు కుని ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. విద్యాశాఖ ఆదేశాల మేరకు బాలి కలలో ఆత్మవిశ్వాసాన్ని పెం పొందించడానికి మరియు మనోధైర్యాన్ని నింపుతార న్నారు సామాజిక వ్యతి రేక సమూహాలు తమపై జరిగే ఏదైనా హింస లేదా నేరాన్ని ఎదుర్కోవడానికి బాలికలకు సహాయపడుతుందన్నారు. రాణి లక్ష్మీభాయి ఆత్మ రక్ష ప్రశిక్షణ' అనేది ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశపెట్టనున్న శిక్షణా కార్యక్రమమని పాఠశాల స్థాయిలో కిషోర్ బాలికలకు ఆత్మ రక్షణ కొరకు శిక్షణ ఇస్తారన్నారు. నేరాలకు వ్యతిరేకంగా పోరాడటానికి ఈ స్వీయ శిక్షణ కార్యక్రమంగా బాలికలకు ప్రయోజనక రంగా ఉంటుందన్నారు ఆత్మ రక్షణ కొరకు బాలికలపై శారీరక దాడులను ఎదుర్కోవ డానికి నైపుణ్యాలను పెంపొందించడమే కాకుండా, సామాజిక వ్యతిరేక అంశాల వల్ల కలిగే ఏదైనా కఠినమైన పరిస్థితిని నియంత్రించే సామర్థ్యాన్ని ఈ శిక్షణ కల్పిస్తుందన్నా రు. ఈ కార్యక్రమం ద్వారా బాలి కలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, వారిలో మనో ధైర్యాన్ని నింపుతారన్నారు. డిఇఒ షేక్ సలీం బాషా మాట్లాడుతూ కిషోర్ బాలికల ఆత్మరక్షణ కొరకు సవాలుతో కూడిన పరిస్థితులను ఎదుర్కొని, తమకు తాముగా స్వీయ రక్షణ పొందేందుకు ప్రభుత్వం శిక్షణా కార్యక్రమాలను ప్రారంభిం చిందన్నారు యువతులు, బాలికలపై లైంగిక వేధింపులు పెరిగిన నేపథ్యంలో ఆత్మరక్షణ విద్య నేర్పడం ద్వారా బాలికలలో ఆత్మవిశ్వాసం పెరుగుతుం దన్నారు ప్రత్యేక శిక్షకులతో ప్రతిరోజూ సాయంత్రం శిక్షణ ఇప్పిస్తారన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతిరోజూ ఏదో ఒక ప్రాంతం లో బాలికలు, ఆడ పిల్లలపై అఘాయిత్యాలు జరుగు తున్నాయని. ఇలాంటి తరుణంలో తల్లిదండ్రులు తమ పిల్లలను చదు వుల కోసం బయటికి పంపిం చాలంటేనే ఆం దోళన చెందుతున్నారని అన్నారు. బాలికలకు చదువు ఒక్కటే సరిపోదని. వారు ఆత్మరక్షణ వైపు కూడా దష్టి సారించాలన్నారు. విద్యార్థులు రెగ్యులర్ కోర్సులను అ భ్యసించడంతో పాటు ఆత్మరక్షణ, కమ్యూని కేషన్ నైపుణ్యాలలో శిక్షణ పొందే అవకాశాన్ని కల్పించాల న్నారు. బాలి కలు నిత్యం లైంగిక వేధింపు సవాళ్లను ఎదుర్కొం టున్నారని. పాఠశాలలకు రాకపోకల సమయంలో సవాళ్లను ఎదుర్కోవడా నికి శిక్షణ ద్వారా సన్నద్ధం కావాల న్నారు. ఏదైన విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు బాలికలు తమను తాము రక్షించు కునేందుకు ఆత్మర క్షణ విద్యలో నైపుణ్యం అవసరమని. గుర్తించిన విద్యాశాఖ ఈ దిశగా అడు గేసిందన్నారు. బాలికలు అత్యధికంగా ఉన్న పాఠశాలలకు ప్రాధాన్యం కల్పించారన్నారు. బాలికలు తమను తాము రక్షించు కునేలా కరాటే దోహదపడు తుం దని, ఉన్నత పాఠశా లల్లో కిశోర్ బాలికలు విద్య నేర్పించేందుకు నిర్ణయించారన్నారు. పాఠశాల బోధనకు ఆటంకం లేకుండా బాలి కలకు కరాటేలో శిక్షణ ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయం తల్లిదండ్రులకు ఊరట కలిగించిందన్నారు. యుద్ధ విద్యలైన కుంగ్ఫూ, కరాటే, జూడో వంటివి నేర్పించను న్నారన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉప విద్యాశాఖ అధికారి బివివి.సుబ్రహ్మణ్యం, ఉప విద్యాశాఖ అధికారి గుబ్బల సూర్య ప్రకాశం, సెక్టోరియల్ అధికారి రమేష్,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ బి.హనుమంతరావు ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమారి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ కె.మాధవి

నేరాలు ఘోరాలు

భర్త చెంతకు భార్య, పిల్లలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోటకి చెందిన ఒక కుటుంబంలో భార్య భర్తల మధ్య తలెత్తిన చిన్నపాటి వివాదంతో భార్య నలుగురు పిల్లలను తీసుకుని బయటికి వెళ్లిపోయింది. జనవరి 28న జరిగిన ఈ సంఘటనపై భర్త స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు గుర్తించి బుధవారం వారిని భర్తకు అప్పగించారు. ఈ సందర్భంగా చిన్నపాటి వివాదంతో భార్య తన నలుగురు పిల్లలను తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోగా భర్త ఇచ్చిన ఫిర్యాదుపై వారి ఆచూకీ కోసం ప్రయత్నించినట్లు సిఐ ఎ.కృష్ణ భగవాన్ చెప్పారు. అయితే భార్య పిల్లలు హైదరాబాదులో ఉండడాన్ని తమ సిబ్బంది గమనించి వారిని వెంటబెట్టుకుని రాగా భార్యాభర్తలు ఇరువురికి కౌన్సిలింగ్ నిర్వహించి భర్తకు భార్య పిల్లలను అప్పగించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన వృద్ధురాలి మృతి

ప్రజాశక్తి - కాజులూరు

అగ్ని ప్రమాదంలో గాయాలపాలైన వృద్ధురాలు బుధవారం మృతి చెందింది. గొల్లపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. కాజులూరు శ్రీరామ్‌నగర్ కాలనీలో కొత్తూరు రాజేశ్వరి (70) తాటాకు ఇంట్లో నివాసం ఉంటుంది. సోమవారం రాత్రి 9 గంటల సమయంలో విద్యుత్ నిలిచిపోవడంతో అగ్గి పెట్టితో దీపం వెలిగించే క్రమంలో ఆమె చీరకు నిప్పంటుకుంది. ఈ ప్రమాదంలో ఆమె 80 శాతం కాలిపోయింది. కుటుంబ సభ్యులు ఆమెను కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమె ఆరోగ్యం విషమించడంతో బుధవారం సాయంత్రం మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లపాలెం ఎస్ఐ మోహన్‌కుమార్ తెలిపారు.

600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని మర్లావ గ్రామంలో బుధవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊటరు ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జున్‌రావు తెలిపారు. అలాగే కాకినాడ ఎసిఇఎస్‌ఎఫ్‌టి బృందం మురారి గ్రామంలో నిర్వహించిన దాడుల్లో 11 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని ముగ్గురిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ, ఎక్సైజ్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి కేసులో ఇద్దరు అరెస్టు

ప్రజాశక్తి-చాగల్లు

కొవ్వూరు పట్టణానికి చెందిన ఒక వ్యక్తిపై దాడికి పాల్పడిన ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. కొవ్వూరుకు చెందిన కర్ర అవినాష్ కుమార్ ఈ నెల1న స్నేహితులతో కలిసి చాగల్లు వెళ్లారు. తిరిగి వస్తుండగా అర్ధరాత్రి చాగల్లులెపి వెంకటకృష్ణ థియేటర్ రోడ్డులో చాగల్లుకు చెందిన కోతాడ నాగ శివ సాయి కుమార్, తొర్లపాటి దుర్గాప్రసాద్ కలిసి అవినాష్ కుమార్‌పై దాడి చేసి విచక్షణారహితంగా కొట్టారు. బాధితుని ఫిర్యాదుపై సాయికుమార్, దుర్గాప్రసాద్‌ను అరెస్టు చేసి బుధవారం నిడదవోలు కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించినట్టు ఎస్ఐ తెలిపారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలోని నెలటూరుకు చెందిన వివాహిత ఆలపాటి రామలక్ష్మి రెండు రోజుల క్రితం ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇంటి నుండి వెళ్లిపోయినట్టు ఆమె భర్త ఆలపాటి శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ రాజేంద్రప్రసాద్ కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మహిళ ఆచూకీ ఎవరికైనా తెలిస్తే సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

చోరీ, దాడి కేసులో ఏడాది జైలు

ప్రజాశక్తి-కడియం

దొంగతనం చేసి పారిపోతూ, అడ్డుకున్న వ్యక్తిని కత్తితో పొడిచిన కేసులో ముద్దాయికి జడ్జి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు కడియం సిఐ ఎ.వెంకటేశ్వరరావు తెలిపారు. 2020లో కడియపులంకలో ఒక ఇంట్లో దొంగతనం చేసి పారిపోతూ అడ్డొచ్చిన వ్యక్తిని పొడిచినట్టు వచ్చిన ఫిర్యాదుపై అప్పటి మహిళా ఎస్ఐ షేక్ అమీనా బేగం కేసు నమోదు చేశారు. ముద్దాయి నేతల రాజేష్‌ను అరెస్టు చేశారు. నేరం రుజువడంతో జడ్జి ఒక సంవత్సరం జైలశిక్ష విధించినట్లు సిఐ తెలిపారు.

లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలిసిన ఎంఎల్ఎ గొల్లపల్లి

ప్రజాశక్తి - యానాం

యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ బుధవారం పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కైలాష్ నాథన్‌ను పుదుచ్చేరిలో బుధవారం కలిశారు. ఈ సందర్భంగా యానాంకు సంబంధించిన పలు అభివృద్ధి పనులపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులు అలాగే చేపట్టవలసిన అభివృద్ధి పనులు, పథకాలు అమలు తదితర అంశాలపై లెఫ్టినెంట్ గవర్నర్‌తో చర్చించారు. వినతి పత్రాన్ని అందించారు. పుదుచ్చేరి ఎంఎల్ఎ శివశంకర్ పుట్టినరోజు సందర్భంగా ఎంఎల్ఎ గొల్లపల్లితో పాటు జాన్ కుమార్, కళ్యాణసుందరం, తదితరులు ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

గుండెపోటుతో పారిశుధ్య కార్మికుడు వెంకట్రావు మృతి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం



వెంకట్రావు (ఫైల్)

స్థానిక గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న కోరం వెంకట్రావు(61) గుండెపోటుతో బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన పంచాయతీ పారిశుధ్య కార్మికుడిగా సుదీర్ఘ కాలం పాటు కపిలేశ్వరపురం గ్రామంలో సేవలందించారు. వెంకట్రావు మరణం బాధాకరమని గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, కార్యదర్శి కె.శివ చక్రవర్తి, పాలకవర్గ సభ్యులు అన్నారు. వెంకట్రావు మృతికి పలువురు సంతాపం తెలిపారు.

గీత కార్మికుల మద్యం షాపుల దరఖాస్తుల గడువు మూడు రోజులు పెంపు

ప్రజాశక్తి - అమలాపురం

గీత కార్మికులకు జిల్లాలో 13 షాపులను కేటాయిస్తూ ఈనెల 5వ తేదీ వరకు ఉన్న అప్లికేషన్ గడువు మరో మూడు రోజుల పాటు పొడిగించినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల ఐదో తేదీ నాటికి గడుముసినప్పటికీ ఈ నెల 8వ తేదీ వరకు గడువు పెంచినట్లు ఆయన చెప్పారు. పదో తేదీన మద్యం షాప్ టెండర్లను కలెక్టరేట్ లోని గోదావరి భవన్ లో తెరుస్తామన్నారు. ఈనెల 8న బ్యాంకులకు సెలవు ఉన్నందున ఏడో తేదీ నాటికే ధరావతు సొమ్ము డిడిలు సిద్ధం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 13 షాపులకుగాను 42 దరఖాస్తులు వచ్చాయనాట్నరు. మూడు షాపులకు అసలు దరఖాస్తులు రాలేదని ఆయన చెప్పారు. రామచంద్రపురం, కొత్తపేట, ఐపోలవరం మండల షాపులకు దరఖాస్తులు రాలేదన్నారు. **ఆలమూరు:** గీత కార్మికుల కోసం ప్రభుత్వం కేటాయించిన ప్రత్యేక మద్యయి షాపుల టెండర్ల ప్రక్రియ గడువు ఈనెల 8న సాయంత్రం 5 గంటల వరకు పొడిగిస్తూ ఎక్సైజ్ శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ మేరకు బుధవారం స్థానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సిఐ ఐడి.నాగేశ్వరరావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ఈనెల 5 వరకు టెండర్లకు గడువు ఇచ్చారన్నారు. మరలా దానిని పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. లబ్ధిదారులు ఎవరైనా తమ వివరాలతో కార్యాలయంలో సంప్రదించుకొని, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే ఈనెల 9న అందిన టెండర్లన్నింటిని పరిశీలించి, అర్హులను గుర్తించి జాబితా తయారు చేసి, 10న ఉదయం 9 గంటలకు వారందరికీకలెక్టర్ కార్యాలయంలో డ్రా తీసి, విజేతలను ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ రాంబాబు, సిబ్బంది ఉన్నారు.

చొప్పెల్లలో మాంసం విక్రయాల తనిఖీ

ప్రజాశక్తి - ఆలమూరు

చొప్పెల్ల గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎం.వెంకటరెడ్డి, రెవెన్యూ సిబ్బంది సహాయంతో మాంసం, చేపల దుకాణాలను, నిల్వలు వాటి విక్రయాల స్థితి గతులను బుధవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలువురు మాంసం విక్రేతలు నిల్వ ఉంచిన మాంసాలను అమ్ముతున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. నిల్వ కలిగిన మాంసం మొత్తాన్ని పంచాయతీ డంపింగ్ యార్డుకు తరలించి అక్కడ మంటల్లో వేశామన్నారు. అలాగే గ్రామ పరిధిలో మాంసం, చేపలు, రొయ్యలు వంటి మాంసాహారాలు అమ్మే వారు నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆరోగ్య సమస్యలపై మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఇలా నిల్వ ఉన్న మాంసాహారం తినడం వల్ల అనారోగ్యం పాలవుతారని మాంసాహారాలు కొనేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ఇటువంటి తప్పుడు విధానంలో నడిచే వారు తారసపడితే వెంటనే పంచాయతీ అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా పాల్గొన్నారు.

పలువురికి ఎంఎల్ఎ వేగుళ్ల పరామర్శ

ప్రజాశక్తి - మండపేట

పట్టణం, మండపేట మండలంలలో ఇటీవల పలువురు మరణించారు. మృతుల కుటుంబ సభ్యులను బుధవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. పట్టణానికి చెందిన పిల్లి మేరి, అడపా రాజమ్మ కుటుంబ సభ్యులను, అర్తమూరు లో కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, ఏడిద కొత్తూరులో పలివెల బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో ఎంఎల్ఎ వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పెందుర్తి ప్రదీప్, చాపల వీరబాబు, ముమ్మిడివరపు నారాయణ, ధూలి జయరాజు, మోరంపూడి సూరిబాబు, కందుకూరి గంగరాజు, ధూలి ప్రవీణ్, పిల్లా గణపతి తదితర్లు పాల్గొన్నారు.

ముద్రగడ ఇంటిపై దాడి బాధాకరం

ప్రజాశక్తి - అయినవిల్లి

మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఇంటిపై జరిగిన దాడి బాధాకరమని పి.గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ పాలన సాగుతోందన్నారు. కూటమి ప్రభుత్వం వైసిపి నాయకులను, కార్యకర్తలను ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. ఆంధ్రరాష్ట్రాన్ని అభివద్ధి, సంక్షేమ పథంలో నడిపించాలన్నారు. ఇళ్ళపైకి వెళ్లి దాడులు చేయడం మానుకోవాలన్నారు.

విద్యార్థి తనుష్ తేజకు అభినందన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగిన పెరేడ్ లో గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థి మదిరి తనూష్ తేజ పాల్గొన్నాడు. పెరేడ్ లో ఆంధ్రప్రదేశ్ శకటం ఏటి కొప్పాక బొమ్మలతో ముస్తాబైన శకట నృత్య ప్రదర్శనలో రాష్ట్ర కళా సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రధాన నత్య తారాగణంలో తనుష్ తేజ పాల్గొని పలువురి పెద్దల అభినందనలు అందుకున్నాడు. ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన తనుష్ తేజకు బుధవారం తాను చదువుతున్న గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తనుష్ తేజకు హెచ్‌ఎం ఎల్.రాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు.

మెప్మా రిసోర్స్ పర్సన్ రామలక్ష్మి ఆకస్మిక మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మెప్మా రిసోర్స్ పని చేస్తున్న మాదేటి రామలక్ష్మి (47) బుధవారం గుండెపోటుతో అకస్మికంగా మృతి చెందింది. నగర పంచాయతీ పరిధిలోని పల్లిపాలెంకు చెందిన రామలక్ష్మి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా లో రిసోర్స్ పర్సన్‌గా సేవలు అందిస్తూ, మంచి వర్కర్ గా అందరికీ సుపరిచితురాలు. బుధవారం ఉదయం రోజువారి కార్యక్రమాలను చేసుకుంటూ ఆమె తీవ్ర గుండెపోటుకు గురై ఆకస్మాత్తుగా మృతి చెందింది. మృతురాలికి భర్త ధర్మరాజుతో పాటు వివాహమైన కూమార్తె, బిటెక్ చదివిన కుమారుడు ఉన్నారు. కుటుంబం రామలక్ష్మిపైనే అధారపడి జీవనం సాగిస్తోంది. ఆర్‌పి మృతికి మెప్మా సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు సంతాపం తెలిపారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

టేకి జడ్‌పి ఉన్నత పాఠశాలలో బుధవారం కిశోర బాలికల వికాసంపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఒ ఎ.గజలక్ష్మి మాట్లాడుతూ కిశోర బాలికల వ్యక్తిత్వ వికాసం వద్ధి చెందేలా అందరూ కషి చేయాలని అన్నారు. నాణ్యమైన విద్య, వ్యక్తిగత ఆరోగ్యం, రక్త హీనత, మహిళా అక్రమ రవాణా, లింగ వివక్షత, బాల్య వివాహాలు నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలను కిశోర బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఐ.మాణిక్యం, పి.వెంకటలక్ష్మి, టిఒలు, అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

13న మెగా సాఫ్ట్‌వేర్ జాబ్ మేళా

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఈనెల 13 న ప్రముఖ ఐటీ సంస్థలలో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఈ నెల 13న మెగా సాఫ్ట్ వేర్ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం తెలిపారు. ఈ మేరకు జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్ ను ఫౌండేషన్ ఛైర్మన్ వాసంశెట్టి సత్యం , ప్రిన్సిపల్ కె.బాలాజీలు విద్యార్థుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ అర్హులైనవారు జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని సత్యం విజ్ఞప్తి చేశారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - అమలాపురం

స్థానిక లయన్స్ క్లబ్‌లో లయన్స్ వెదులపల్లి సత్యనారాయణమూర్తి ఉచిత కంటి ఆసుపత్రి నందు బుధవారం అమలాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రవణం వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. సుమారు 10 మందికి పరీక్షలు నిర్వహించగా ఇద్దరికీ ఆపరేషన్ అవసరమని గుర్తించి వారిని కిమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. నలుగురికీ కళ్లద్దాలు అవసరమని గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఐ ట్రస్ట్ కోశాధికారి లయన్ జంపన సుమన్ వర్మ, లయన్స్ క్లబ్ బిల్డింగ్ చైర్మన్ లయన్ సుగ్గు గోపి, లయన్ సుధా గణపతి, లయన్ శిష్టా శ్రీహరి లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బాల బాలాజీ స్వాగత ద్వారంపై లైటింగ్ ఏర్పాటు

ప్రజాశక్తి - మామిడికుదురు

అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవాల సందర్భంగా 216వ జాతీయ రహదారి నానుకుని పాశర్లపూడి కొండాలమ్మ చింత సెంటర్లో శ్రీ బాల బాలాజీ స్వామి ఆలయ స్వాగత ద్వారం పై ఏర్పాటుచేసిన లైటింగ్ యాత్రికులను ఆకట్టుకుంది. అంతర్వేది కళ్యాణోత్సవాల సందర్భంగా యాత్రికులకు స్వాగతం పలుకుతూ లైటింగ్ ఏర్పాటు చేశామని ఆలయ సహాయ కమిసనర్ ఎం. సత్యనారాయణ రాజు తెలిపారు.

గుండెపోటుకు సత్వర వైద్యం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

గుండె పోటుకు గురైన వారికి సకాలంలో సత్వర వైద్యం అందించడం ద్వారా రోగి ప్రాణాన్ని నిలబెట్టవచ్చునని ముమ్మిడివరం సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్య నిపుణులు డా.పెంకె పధ్వీ (ఎండి. జనరల్ మెడిసిన్) అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రి నందు బుధవారం సూపరిటెండెంట్ వైద్యురాలు సాయిశృతి అధ్యక్షతన గుండె పోటు చికిత్సపై విలేకరుల నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు పథ్వి మాట్లాడుతూ గుండెపోటుకు గురైన వారికి స్థానికంగా సామాజిక ఆరోగ్య కేంద్రం ముమ్మిడివరం నందు అత్యవసర వైద్యం అందించేందుకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. గుండెనొప్పి రోగులకు తక్షణమే స్వాంతన చేకూరలా హబ్ అండ్ స్పోక్ విధానంలో సుమారు రూ.40,000 ఖరీదు చేసే ఇంజక్షన్ ను అవసరమైన రోగులకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. గుండె నొప్పి సమస్యతో వచ్చేవారికి వైద్యులు, వెంటనే ఇసిజి చేసి రోగులు వివరాలు నమోదు చేసి సమస్యను కాకినాడ జనరల్ ఆసుపత్రికి పంపుతామన్నారు. వాటిని పరిశీలించి ఉన్నత వైద్య నిపుణుల బంధం రోగులకు ఇంజెక్షన్ అవసరమో లేదో సూచిస్తారని, అవసరమైన వారికి బృందం సూచనల మేరకు స్థానిక ఆస్పత్రి వైద్యులు టెనెక్టీప్లేస్ ఇంజెక్షన్ ఇవ్వడం ద్వారా రోగిని ప్రాణాపాయం నుండి కాపాడవచ్చునని పేర్కొన్నారు.

విఆర్‌ఒల గ్రేడ్‌లు తొలగించాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

విఆర్‌ఒలు అందరికీ గ్రేడ్‌లు తొలగించి తహశీల్దార్‌ను డిడిఒగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం మండల కమిటీ బుధవారం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతిపత్రం పంపించారు. గ్రామ రెవెన్యూ అధికారులకు గ్రామపంచాయతీ కార్యదర్శులు, డిడిఒగా ఉండాల్సిన ప్రభుత్వం నిర్దేశించిన పనుల విషయంలో విఆర్‌ఒలు, కార్యదర్శులకు చాలా చోట్ల వివాదాలు జరుగుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని వినతిపత్రంలో కోరారు. సచివాలయ ఉద్యోగులను మూడు కేటగిరీలుగా విభజించుట అభినందనీయమన్నారు. ఈ విషయమై చీఫ్ కమిషన్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ వెలగపూడి, జిల్లా కలెక్టర్, కొత్తపేట ఆర్‌డిఒ, అంబాజీపేట తహశీల్దార్ జె.వెంకటేశ్వరీలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ వినతి పత్రం అందించిన వారిలో మండల శాఖ అధ్యక్షులు గిడ్డి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి జి.నాగలక్ష్మి, గౌరవ అధ్యక్షులు వి.రామకష్ణ, మండల రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, గంజాయి వినియోగం పైన ప్రత్యేక దృష్టి సాధించామని ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ సందర్శించిన ఆయన విలేకరులతో మాట్లాడారు. అంతర్వేదిలో జరుగుతున్న ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గోదావరి జిల్లాలో తో పాటు పలు ప్రాంతాల్లో గంజాయి వాడకం పెరిగిందన్నారు. దీంతో పాటుగా ఇటీవల క్రైమ్ రేటు అధికంగా ఉంటోందని దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు అదేవిధంగా సిసి కెమెరాలు అన్ని ప్రాంతాల్లో ఏర్పాటుచేసి తద్వారా నేరస్తులను గుర్తించేందుకు వీలుగా ఉంటుందని ఆయన వివరించారు. ఆయన వెంట రామచంద్రపురం డిఎస్‌పి రఘువీర్ ఉన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టికి చర్యలు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

తడి, పొడి చెత్త నుంచి సంపదను సృష్టించడానికి కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఇఒపిఆర్‌డి కర్రి హరికృష్ణసత్యరెడ్డి సూచించారు. బుధవారం ఎండపల్లి, శ్రీరామపురం, రమణక్కపేట గ్రామాల్లోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తేవాలన్నారు. సంపూర్ణ పారిశుధ్యం అమలకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మరుగున పడిన చెత్త కేంద్రాన్ని వినియోగం తీసుకొస్తే సంపదను సృష్టించవచ్చని తెలిపారు. మండలంలో ఉన్న చెత్త సంపద కేంద్రాల్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

'ఉపాధి' పనులను ముమ్మరం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో రానున్న 45 రోజుల పాటు అధిక సంఖ్యలో కూలీల హాజరుతో ఉపాధి హామీ పథకం పనులను ముమ్మరంగా నిర్వహించాలని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో డ్వామా, పంచాయితీరాజ్, మండల పరిషత్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన రోడ్లు, గోకులం పశువుల షెడ్లు తదితర పనులన్నింటినీ మార్చి మాసాంతానికి పూర్తి చేయాలని ఆదేశించారు. పారంభం కాని పనులన్నిం టిని వెంటనే మొదలు పెట్టాలని అన్నారు. గ్రౌండ్ చేసిన పనుల వివరాలు, వాటికి ఎఫ్‌టిఒల జనరేషన్, బిల్స్ అన్‌లైన్ అప్ లోడింగ్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. మంజూరు చేసిన ప్రతి పని తప్పనిసరిగా పూర్తి కావాలని, మంజూరు చేసిన ఒక్క రూపాయి కూడా వృధా కారాదన్నారు. నిర్ధేశించుకున్న పనిదినాల లక్ష్యాన్ని సాధించేందుకు ఉపాధి పనులకు హాజరౌతున్న కూలీల సంఖ్యను రానున్న 45 రోజుల పాటు మరింత పెంచాలని సూచించారు. ఈ వారం కూలీల హాజరు శాతం ఏలేశ్వరం మండలంలో బాగుందని కలెక్టర్ ప్రసంశించి, ఉపాధి పనుల అవసరం, అవకాశం ఎక్కువగా ఉన్న కోటనందూరు మండలంలో ఆశించిన స్థాయిలో లేక పోవడం పట్ల ఆయన అసంతృప్తిని వ్యక్తం చేశారు.

రెడ్ క్రాస్ సభ్యత్వాలు ముమ్మరం

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు, విరాళాల సేకరణ, సేవ కార్యక్రమాల నిర్వహణలో గడచిన 30 ఏళ్లుగా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుస్తున్న ఆదర్శనీయ ఒరవడిని కాకినాడ జిల్లా కొనసాగించేలా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. సమాజ హితం, ఆపన్నుల సహాయం కోసం చేసే ప్రతి కృషి అనిర్వచనీయమైన సంతోషాన్ని, తృప్తిని అందిస్తుందన్నారు. రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు, విరాళాల సేకరణ పెద్ద స్థాయిలో చేపట్టాలని ఆయనకోరారు. రూ.1 లక్ష విరాళం సేకరించిన వారిని వెండి పతకంతోను, రూ.2 లక్షలు ఆపై విరాళాలు సేకరించిన వారిని గోల్డ్ మెడల్‌తోను రెడ్ క్రాస్ సొసైటీ సత్కరిస్తుందని కలెక్టర్ తెలిపారు.

శివరాత్రి ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టండి

ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాలలో భక్తుల రద్దీకి అనుగుణంగా సదుపాయాలు, రక్షణ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సందర్శకుల కొరకు రవాణా, తాగునీరు, సురక్షిత స్నాన ఘట్టాలు, దుస్తుల మార్చుకునేందుకు చేంజింగ్ రూంలు, మరుగుదొడ్లు, బారికేడింగ్, లైటింగ్, సూచనలు ఇచ్చేందుకు, తప్పిపోయిన వారి జాడ్ తెలిపేందుకు మైక్ సిష్టమ్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పారిశుద్య పరిరక్షణ చర్యలపై ప్రత్యేక శ్రద్ద వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి, పంచాయితీరాజ్ ఎస్ఇ ఎవిఎస్.శ్రీనివాస్, జడ్‌పి సిఇఒ వివివిఎస్.లక్ష్మణరావు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి ప్రసాద్‌బాబు, ఎంపిడిఒలు, ఎపీడీలు, పంచాయితీ రాజ్ ఇఇలు, ఎఇలు పాల్గొన్నారు.

కష్టపడే వారికి బాధ్యతలు అప్పగించాలి

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - పి.గన్నవరం

ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించిన బాధ్యతలు అప్పగించాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ క్యాంప్ కార్యాలయం వద్ద బుధవారం గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొని కేడర్‌కు దిశా నిర్దేశం చేశారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, పురందేశ్వరి కలయికే కూటమి అన్నారు. అనంతరం ఎంఎల్ఎలు ఆనందరావు, దాట్ల సుబ్బరాజు, వేగుళ్ల జోగేశ్వరావు, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి సుబ్రహ్మణ్యం, టిడిపి కన్వీనర్ నామన రాంబాబు, తదితరులు మాట్లాడారు. తొలుత పలువురు రైతులు సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ డైరెక్టర్ మోకా ఆనందసాగర్, టిడిపి నియోజకవర్గ కో కన్వీనర్ డివివి సత్యనారాయణ, పరిశీలకులు షేక్ సుభాన్, ఎంపిపి గనిశెట్టి నాగలక్ష్మి నాయకులు పాల్గొన్నారు.

సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కాజులూరు

వంతుల వారి విధానంలో సరఫరా చేస్తున్న సాగునీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోటిపల్లి సాగునీటి పంపిణీ సంఘం అధ్యక్షులు దాట్ల విజయ గోపాలరాజు కోరారు. బుధవారం మండలంలోని కోలంక గ్రామంలో ఆయన మాట్లాడారు. సాగునీటి ఇబ్బందుల దృష్ట్యా ప్రభుత్వం రైతులు, కౌలు రైతులు వినియోగార్థం వరి పంటకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా వంతులు వారి విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ విధానంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రెండు రోజులుగా మూడు రోజులుగాని ఒక వంతుగా క్రిందికి నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి నెలకి సంబంధించి మసకపల్లి కింద సేద్యం చేసే రైతులు ఈ నెల 7 నుంచి 10 వరకు, 16 నుంచి 19, 25 నుంచి 28 వరకూ సాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

మన పెద్దాపురం ఫేస్‌బుక్ బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాతృత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గర్భిణులు, వారి సహాయకులకు అన్నదానం జరిగింది. ఈ సందర్భంగా ఫేస్‌బుక్ అడ్మిన్ పెద్దిరెడ్డి నరేష్ మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.